## క్లుప్తంగా

### మంత్రి చేత పాటల సీడీ ఆవిష్కరణ

నిమ్మనపల్లె : నిమ్మనపల్లిలో ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన సందర్భంగా, జరిగిన బహిరంగ సభలో మంత్రిపై రూపొందించిన పాటల సీడీని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురంకు చెందిన సీడీ నిర్మాత జయప్రకాష్‌రెడ్డితో కలసి ఆవిష్కరించారు. పుంగనూరు పులిబిడ్డ పెద్దిరెడ్డి పెద్దయ్య పేదలంటే ప్రాణమిచ్చే పెద్ద మనసు నీదయ్య అంటూ సాగే పాట సబికులను ఆకట్టుకుంది. ఈ పాటను నిర్మల ఆలపించగా కిషోర్ సాహిత్యం అందించారు. బాజీ సంగీతం అందించారు.

### నల్లారి సోదరులకు రాజకీయ సమాధి తప్పదు

పీలేరు : సార్వత్రిక ఎన్నికలతో నల్లారి సోదరులకు రాజకీయ సమాధి తప్పదని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు పట్టణంలోని అయ్యప్పరెడ్డి కాలనీ, కామాటంపల్లె, జేకేనగర్, ఇంద్రానగర్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి, ఆయన సోదరుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలిద్దరికీ ఎన్నికల సమయంలో మాత్రమే నియోజకవర్గ ప్రజలు గుర్తుకొస్తారని విమర్శించారు. ఎన్నికల్లో నల్లారి సోదరులిద్దరికీ ఘోర పరాజయం తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు హుమయూన్, హరిత, పెద్దోడు, శ్రీనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, కుప్పు, భాస్కర్‌రెడ్డి, పిక్కా రమణ, రమేష్‌రెడ్డి, దేవేంద్ర, సూరి, మార్కొండరెడ్డి, పరమేష్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి వేకువజాము నుంచే భక్తులు చేరుకొన్నారు. కోనేట్లో స్నానమాచరించి అమ్మవారి ఎదుట సంతాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కులు చెల్లించుకొన్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించారు. పలువురు భక్తులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### 24 నుంచి విరామ బైబిల్ తరగతులు

కురబలకోట : ఈనెల 24 నుంచి మే 4 వరకు కురబలకోట మండలంలోని అంగళ్లు సీయోను ప్రార్థన మందిరంలో విరామ బైబిల్ పాఠశాల (వీబీఎస్) నిర్వహిస్తున్నట్లు ఆ మందిర ప్రధాన పాస్టర్ విక్టర్ వేదనాయకమ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా పిల్లలకు ప్రతి రోజు ఉదయం 7.30 గంటల నుండి 11 గంటల వరకు ఉచితంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల పిల్లల నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ యువకుల వరకు హాజరు కావచ్చన్నారు.వివరాలకు 7382165573, 9989720253 సెల్ నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

### భర్త విజయం కోసం ముమ్మర ప్రచారం

తంబళ్లపల్లె : వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విజయం కోసం సతీమణి కవితమ్మ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం తంబళ్లపల్లె శ్రీనివాసకాలనీలో గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. జరిగిన అభివృద్ధి చూసి మరోమారు ఘన విజయాన్ని అందించాలన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలన్నారు.

### అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని ఆదరించండి

**– మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి**

కలకడ : రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రతి పేదకుటుంబానికి ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నాయకులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పీలేరు ఎమ్మెల్యేగా చింతల.రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పివిమిథున్‌రెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త, అభిమాని కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీస్తోందని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్‌వి, వెంకట్రమణ, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

కలకడ : ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి ప్రవేశపరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఈఓ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ మల్లంగ్‌షావల్లి తెలిపారు. కలకడ ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్షకు 110 మంది దరఖాస్తు చేయగా 104 మంది హాజరైనట్లు తెలిపారు.

# కొండంత ప్రజాభిమానం..

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అడుగడుగునా మంగళహారతులు, గజమాలలతో స్వాగతం
- కార్యకర్తల్లో జోష్ పెంచిన మంత్రి పర్యటన
- వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లె నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. ఆదివారం నియోజకవర్గంలోని రామసముద్రం మండలంలోని కుదురుచీమనపల్లె నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర... రామసముద్రం, చెంబకూరు క్రాస్, మదనపల్లె మండంలోని కట్టుబావి, పెంచుపాడు, మాలేపాడుక్రాస్, బొమ్మనచెరువు, కొత్తపల్లె మీదుగా పట్టణంలోని రాగిమానుసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి శాస్త్రివీధి, నెహ్రూబజార్, అప్పారావువీధి, బెంగళూరుబస్టాండ్, అవెన్యూరోడ్, టౌన్‌బ్యాంక్‌సర్కిల్, చిత్తూరుబస్టాండ్ మీదుగా మిషన్ కాంపౌండ్‌కు చేరుకుంది. బహిరంగసభ అనంతరం నిమ్మనపల్లె మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షో, బైక్‌ర్యాలీ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది. మదనపల్లె మండల ప్రారంభంలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, వెలుగు చంద్ర, ఆనందపార్థసారధి, కోటూరిఈశ్వర్‌లు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి ఆధ్వర్యంలో పెంచుపాడులో టీడీపీ నాయకులు ఎం.చరణ్‌కుమార్‌రెడ్డి, 200 మందితో కలిసి మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్నారు. బొమ్మనచెరువులో జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, అంకిశెట్టిపల్లె వద్ద సర్పంచ్ శరత్‌రెడ్డి, కొత్తపల్లెలో జేసీఎస్ కన్వీనర్ మహేష్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కొత్తపల్లె ఈశ్వరమ్మకాలనీ వద్ద నాయకులు దేశాయ్‌జయదేవ్ రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడికాయలతో దిష్టి తీశారు. రాగిమానుసర్కిల్‌లో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, పెద్దసంఖ్యలో మహిళలతో కలిసి మంత్రికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నెహ్రూబజార్‌లో వాసవీట్రస్ట్ చైర్మన్ మాకం అశోక్‌కుమార్, మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అప్పారావువీధి ప్రారంభంలో దేవతాసతీష్, మాజీ కౌన్సిలర్ మధుసూధనరెడ్డి స్వాగతం పలికారు. బెంగళూరుబస్టాండ్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, కౌన్సిలర్ బి.ఏ.ఖాజాలు, అవెన్యూరోడ్‌లో కౌన్సిలర్ ముబీనా, సలీం, శషాంకరెడ్డి గజమాలతో ఘనస్వాగతం పలికారు. చిత్తూరుబస్టాండ్ వాల్మీకిసర్కిల్‌లో మార్కెట్‌కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో తాటికాయల గజమాలతో పలికిన స్వాగతం పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఆద్యంతం కార్యకర్తలు, నాయకుల్లో జోష్‌ను నింపింది. మదనపల్లె సభలో మైనారిటీ నాయకులు ఎస్.మస్తాన్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్, ఫిర్దొస్‌ఖాన్ సోదరులు మంత్రి పెద్దిరెడ్డికి పవిత్ర మక్కాజలాన్ని తాగించి, ప్రసాదాలను అందజేశారు.

**ఆశీర్వదించండి..**

అందరికీ అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలోని ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ ప్రజలను అభ్యర్థించారు.

# జగనన్న పాలనలో సమగ్రాభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి**



బి.కొత్తకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట : వైఎస్ జగన్ పాలన ఐదేళ్లలో బి.కొత్తకోట నగర పంచాయతీ సమగ్రాభివృద్ధికి కృషి చేశామని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బి.కొత్తకోట నగర పంచాయతీ బీసీకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలతో గతంలో పరిస్థితులు, ఐదేళ్ల పరిస్థితులను బేరిజు వేసి మంచి జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తన పర్యటనల సందర్భంగా చేసిన వినతులకు పరిష్కారం అయ్యిందా అని అడిగారు. దీనిపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తమైంది. ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీకి అమృత్ పథకం కింద రెండేళ్ల క్రితం రూ. 5.11 కోట్లు మంజూరవగా 3,500 ఇళ్లకు తాగునీటి కొళాయిలు ఇచ్చే విధంగా ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. సంతబజారులో తొమ్మిది లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకును నిర్మాణం, ఇక్కడి నాలుగు బోర్ల నుంచి నీటిని ఒకచోట నింపి సరఫరా చేసేందుకు వీలుగా 60 వేల లీటర్ల సామర్థ్యంతో సంపు నిర్మాణ ప్రతిపాదన చేశామన్నారు. ఇవికాక నగర పంచాయతీ పరిధిలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి మంజూరు చేసిన రూ.50 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో రోడ్లు, కాలువలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.కోటితో రోడ్లు, మురికినీటి కాలువ పనులు, 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన రూ.50లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్, కొండా సిద్దార్థ, పెద్దబాబు రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ డీఆర్.ఉమాపతి రెడ్డి, మండలాల కన్వీనర్లు ప్రదీప్‌రెడ్డి, మాధవరెడ్డి, గణపతి, ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ రామచంద్ర, మాజీ సింగిల్‌విండో చైర్మన్ సురేష్‌రెడ్డి, మాలిక్, సురేంద్రనాథ్, సర్పంచులు నాగిరెడ్డి, జయరామిరెడ్డి, సాంబశివ, రఘునాథరెడ్డి, రవికుమార్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవిశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకుసాగుదాం



మాట్లాడుతున్న ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి

వాల్మీకిపురం : వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా అందరం కలసి ముందుకుసాగుదామని ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తాటిగుంటపల్లిలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, ఎంపిగా మిథున్ రెడ్డిని, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పాటు అందించాలన్నారు. గ్రామాల్లో ప్రజాపాలన అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీయేనన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వర నాయుడు, నాయకులు చందు, కేశవ, దాము, శంకర, చిన్నా, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గ పర్యటన

పీలేరు : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పర్యటిస్తారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. మండలాల వారీగా పార్టీ కార్యకర్తల సమావేశాలు ఉంటాయని చెప్పారు. సోమవారం ఉదయం 8 గంటలకు పీలేరు పట్టణం ఎం.ఎస్.ఆర్. కల్యాణమండపంలో, ఉదయం 10 గంటలకు కలికిరి ఏహెచ్‌సీ కల్యాణ మండపంలో, మధ్యాహ్నం 11 గంటలకు వాల్మీకిపురంలోని కరమల శంకరాచారి లేఅవుట్‌లో, 2.30 గంటలకు గుర్రంకొండ లోని చంద్రకళ లేఅవుట్‌లో, సాయంత్రం 4 గంటలకు కలకడ శ్రీనివాసరెడ్డి కాంప్లెక్స్ దగ్గర, 5.30 గంటలకు కేవీపల్లెలో సీకే యర్రమరెడ్డి లేఅవుట్‌లో కార్యకర్తల సమావేశాలు ఉంటాయని తెలిపారు. మంత్రి తోపాటు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**గుర్రంకొండలో..**

గుర్రంకొండ : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్ ఆలీఖాన్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వారు గుర్రంకొండలో పర్యటిస్తారన్నారు. ఈసందర్భంగా స్థానిక ఇందిరమ్మ కాలనీలోని గురుకుల పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొంటారని పేర్కొన్నారు.

**కలకడలో..**

కలకడ : కలకడ మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పివిమిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోమవారం పర్యటిస్తారని, వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కన్వీనర్ కమలాకర్‌రెడ్డి కోరారు.

# కవులకు ఉగాది పురస్కారాలు



ప్రశంసాపత్రం అందుకుంటున్న యుగంధరాచారి

మదనపల్లె సిటీ : కళాభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శతాధిక జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో భాగంగా మదనపల్లెకు చెందిన కవులు ఉగాది పురస్కారాలు అందుకున్నారు. చిత్తూరు జిల్లా వి.కోటలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మరసం ప్రధాన కార్యదర్శి యుగంధరాచారి, కవులు నాగరాజ, రాంమోహన్‌నాయుడు, రాంమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర గాయత్రి, స్రవంతిలకు పురస్కారాలు అందజేశారు. వీరికి ప్రశంసాపత్రాలు. మెమెంటోలను అందజేసి శాలువ కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు దశరథ రామయ్య, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

**కవులకు సత్కారం**

పీలేరు రూరల్ : వి.కోటలో శ్రీ కళాభారతి ఫౌండేషన్, అమ్మాక్స్ మహిళా పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జలకనూరి మురళీధర్‌రాజు, సరస్వతి శ్రీరాములరాజు ఇద్దరు క్రోధినామ సంవత్సరం ఉగాదిపై రాసిన కవితలను చదివి వినిపించారు. వీరికి సంస్థ నిర్వాహకులు రఘుపతి, అమ్మాక్స్ చైర్మన్ దశరథరామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సత్కరించారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిక

పెద్దతిప్పసముద్రం: మండలంలోని నవాబుకోట పంచాయతీ గుగ్గిళ్ళపల్లికి చెందిన వెంకటరమణారెడ్డి, శివన్న కుటుంబ సభ్యులు ఆదివారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సీవీ రత్నమ్మ గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో వీరు పార్టీలోకి చేరారు. ద్వారకనాథ్‌రెడ్డి వారిని పార్టీ కండువాలతో సాదరంగా స్వాగతించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.